


నా ఆర్టుని మీరు డిజైనింగ్‌లో కంపోజ్ చేసిన విధానం, దానికి వ్రాసిన కవిత..అద్భుతంగా వుంది.

*బాలి (ఆర్టిస్ట్)*
*హైదరాబాదు*

అబ్బ..!!! కవర్ పేజీ ఎంత కలర్‌ఫుల్‌గా ఉందండీ..! నాకైతే జాంబాగ్ పూలమార్కెట్ గుర్తొచ్చింది. కొద్ది నిమిషాలు అలా కన్నార్పకుండా మొత్తం బొమ్మ అంతా పిక్సెల్ బై పిక్సెల్ చూసాక, కవిత చదివాను. ఫెంటాస్టిక్ జాబ్. బ్రేవో..

*కె.బి.లతామాధవ్*
*కెనడా*

చాలా మంది పాఠకులు లోగడ మిమ్మల్ని అడిగిన ప్రశ్నే..మీరు బొమ్మ చూసి కవిత రాసారా? లేక భావం చెప్పి బొమ్మ వేయించుకున్నారా? వీటిని ముఖ చిత్రాలు అనేకంటే 'కవితాచిత్రాలు' అంటేనే బావుంటుందేమో. మళ్ళీ మళ్ళీ చదివించింది కవిత. అభినందనలు.

*యలమంచిలి సతీష్‌బాబు*
*హైదరాబాదు*

డిసెంబర్ సంచికలోని 'రేడియో రామం' గారి పై ప్రత్యేక వ్యాసం బావుంది. ఇంకా దీన్ని ఆకాశవాణి, విజయవాడ కేంద్రం ప్రారంభించి 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో ప్రచురించడం సరిగ్గా కుదిరింది. మీ సమయస్ఫూర్తికి, ఇలాంటి మరుగున పడిన నిజమైన కళాకారుల్ని పరిచయం చేస్తున్న మీ కృషికి జోహార్లు.

*ఆచంట లక్ష్మీకళ*
*రాజమండ్రి*

'రేడియో రామం'...! వీరి గురించి వ్యాసం వ్రాయాలన్న ఆలోచనరావడం, ఆయన్ని పట్టుకుని వ్యాసం వ్రాయించడం..మీ ఆఫ్‌బీట్ థాట్స్‌కి హేట్సాఫ్. రామంగారి గొంతు ఇంకా మా చెవుల్లో మారుమోగుతోంది. వారు విజయవాడ వివిధభారతిలో చేసిన ప్రయోగాలు మాకు ఇంకా గుర్తున్నాయి. ఆ రోజుల్లో మేము ఆయనకి పెద్ద ఫాన్స్‌మి. మళ్ళీ గుర్తుచేసినందుకు మరోసారి థాంక్స్.

*ఎమ్.బి.సత్యవాణి*
*న్యూఢిల్లీ*

'ఊసులాడే జాబిలి..' మూగపోయింది.! అనుకున్న ముగింపే ఐనా చివరిభాగం పూర్తయాక మనసంతా శూన్యంగా అనిపించింది. ముందుగా రచయిత్రిది ఎంత క్రూర హృదయం అనుకున్నాం కానీ చివరలో నిషిగంధ గారిదీ, కిరణ్‌ప్రభ గారిదీ వ్యాసాలు చదివాక..ఇది నిజమా..? అనుకుని పాత భాగాలన్నీ మళ్ళీ చదివి, దిగులుతో మనసు బరువెక్కింది. మంచి ప్రయత్నం. ఈ రచయిత్రి కలం నుంచీ మరిన్ని మంచి రచనలు వస్తాయని ఆశిస్తున్నాం.

*కె.రాధామాధవి, సుప్రియాశేఖర్, కుముదినీ మూర్తి*
*మినియాపోలిస్, యు.ఎస్.ఎ*

అయ్యో..కార్తీకా..విధి ఎంత క్రూరమైంది. బతుకుని ఒక మలుపు తిప్పుకుని, కలలు పండించుకుందామనుకునేంతలో..అంత ఉపద్రవమా? జాలి లేని దైవాన్ని తిట్టుకుంటున్నాం. నువ్వు బతికుంటే ఇంకా ఎన్ని అద్భుతాలు సాధించేదానివోనని ఊహించుకుని మరింత కుంగిపోయాం. నువ్వెక్కడున్నా..నీకు ఆత్మశాంతి కలగాలని ప్రార్థిస్తూ.

*ఆర్.బి.రమణమూర్తి*
*సింగపూర్*

నిషిగంధ గారి సీరియల్ చాలా బాగా వ్రాసారు. వారు రాసిన పేరాగ్రాఫులు చదివేంత వరకూ వారికిది మొదటి నవల అనితెలీదు. అంత చక్కగా వ్రాసారు. పాత్రపోషణ, సన్నివేశ చిత్రీకరణ, ఒక్కోభాగమే ఆసక్తికరంగా ఆపేసి వచ్చేనెల వరకూ ఎదురు చూసేలా చెయ్యడం..చాలా అనుభవమున్న రచయిత్రిలా వ్రాసారు. కంగ్రాచ్యులేషన్స్.

*జె. శాంతిప్రియ*
*షికాగో*

మల్లాది గారి 'అద్దెకిచ్చిన హృదయాలు' రెండో భాగం మరింత రక్తికట్టింది. కిరణ్‌ప్రభగారి అనుభవం కూడా టిపికల్‌గా ఉంది. ఇలాంటి మంచి నవలని మళ్ళీ అందిస్తున్నందుకు మీకు అభినందనలు.

*ఈడుపుగల్లు రమణీకుమారి*
*లూజియానా*

'అద్దె కిచ్చిన హృదయాలు' లో అప్పుడే మలుపులు మొదలయ్యాయి. హీరో అందరితో క్లోజ్‌గా వుంటున్నాడు. కొంపతీసి దీన్నీ మరో 'రేపటికొడుకు' చెయ్యరు కదా?

*కె.రాజేంద్రప్రసాద్*
*మలేసియా*

'వస్తాను నేస్తం' మాంఛి మలుపులతో సాగిపోతోంది. ఊహించని సంఘటనలు మళ్ళీ సంచికకోసం ఎదురుచూసేలా చేస్తున్నాయి. రచయిత గారికి కంగ్రాచ్యులేషన్స్

*ఎన్.ఆర్.శ్రీవాణి*
*ఫీనిక్స్. అరిజోనా*

'వెండితెర వెనుక' ముగింపు నచ్చింది. సంవత్సరం పాటు సాగిన ఈ సీరియల్ వెరైటీగా ఉంది. బహుశా అప్పటికీ , ఇప్పటికీ తెలుగు సినిమా రంగం ఏమీ మారలేదేమో అనుకుంటున్నాం. రచయిత సత్తిబాబుగారు ఆ రోజుల్లోనే ఇంత మంచి కథనం వ్రాసినందుకు ఇప్పుడు అభినందనలు తెలియ చేస్తున్నాం.

*వీరమాచనేని శ్రీమన్నారాయణ*
*ముంబాయి*

'ఆశీర్వచనం' కథ, కథనం చాలా బావుంది. వయసులో పెద్దవాళ్ళనందరినీ అతి మంచివాళ్ళుగా చిత్రించడం మన కథకుల సాంప్రదాయం. అయితే ఇందులో తద్భిన్నంగా అనసూయ కేరక్టర్‌ని అసూయ పరురాలిగా, రీజన్‌లెస్ మనస్తత్వంగా చూపించడం వెరైటీ. వెరైటీనే కాదు, ఇలాంటి వారిని నేనూ చాలా మందిని చూసాను. పాపం.. అనిపిస్తుంటుంది. ఏం చేస్తాం..వయసు తెచ్చిన చిరాకు అని సరిపెట్టుకోవాలి.

*పోలవరపు సత్యశ్రీనివాస్*
*హ్యూస్టన్*

అరుణ నిష్టల గారు కొంతమంది వయసుమళ్ళిన ఆడువారి బిహేవియర్‌ని పెక్యులియర్‌గా రాసారు. అందులో ముసలావిడ ప్రవర్తనకి కొడుకూ, కోడలూ బాధ పడడం చదివి, మాకే మనస్సు చివుక్కుమనిపించింది. మంచి కథ..

*బొబ్బా జయలక్ష్మి*
*ఆస్ట్రేలియా*

'ఆశీర్వచనం' కథలో, చివరలో, కోడలు పనిమనిషికి బట్టలు పెట్టి కాళ్ళకు నమస్కారం చేయడం.. మనసుల్ని కదిలించింది. ఇలాంటి కథాంశాన్ని ఎన్నుకున్న రచయిత్రిగారిని ఎంత పొగిడినా తక్కువే. గుడ్ సెలెక్షన్.

*పర్చా రవీంద్రబాబు*
*పసడినా, కాలిఫోర్నియా*

డిసెంబర్ నెలలోని 'మౌనశంఖం' కథ ఒక ఆర్ట్ ఫిల్మ్‌ని గుర్తుకు తెచ్చింది. ఇలాంటి కథలు లోగడ చాలానే వచ్చినా, రచయిత వ్రాసిన విధానం బావుంది.

*జగదీష్ పట్నాయక్*
*శాక్రిమెంటో*

‘నీలమ్మ‘ కథ ఐడియలిస్టిక్‌గా వుంది. ముగింపులో నాటకీయత కొంచెం ఎక్కువైందేమో ననిపించింది. మంచి కథల సరసన నిలబడుతుంది.

*జి.జె. ఉమారాణి*

*బెంగుళూరు*

‘సోది‘ కథ మరీ సాగతీతగా ఉంది. కథ కంటే చర్చలూ, వివరణలూ ఎక్కువయ్యాయి. కథలో ఇన్సిడెంట్స్ లేవు. టచ్ చేసిన పాయింట్ చాలా మంచిది. ఐతే కథ నడిపే విధానంలో రచయిత మరింత శ్రద్ధ తీసుకుంటే బావుండేదనిపించింది. దిసీజ్ జస్ట్ మై ఒపినియన్.

*ఆట్లూరి శ్రీనివాస మూర్తి*

*సన్నీవేల్, కాలిఫోర్నియా*

‘సోది‘ కథ నిడివి తగ్గించి , కాస్త బిగువుగా వ్రాసి ఉంటే మరింత ఆసక్తికరంగా ఉండేది.

*ర్.కె.రత్నకుమార్*

*మేరీలాండ్*

యద్దనపూడి గారి మొదటి కథ చాలా బావుంది. 50 సంవత్సరాల క్రిందట ఆమె ఈ కథ వ్రాసినప్పుడు భవిష్యత్తులో అంత గొప్ప రచయిత్రినౌతానని ఊహించి ఉండరు కదా..!? ఆ రోజుల్లోనే కథ నడిపిన విధానం, సన్నివేశాలని మలుపులు తిప్పే నేర్పూ.. పువ్వు పుట్టగానే పరిమళించడానికి ఉదాహరణగా అనిపించింది. ఈ కథ చదవడం మాకు చాలా థ్రిల్లింగ్‌గా ఫీలయ్యాము

*పి.రమామణి*

చెన్నై

ఈ నెల మొదటిసినిమా శీర్షికలో ‘భువనచంద్ర‘ గారి గురించిన వ్యాసం చివరికంటా ఆపకుండా చదివించింది. ఇంతకుముందే పత్రికలోనూ వీరి గురించి ఇంత సమగ్రమైన వ్యాసం చదవలేదు. ‘కౌముది‘ కి హేట్సాఫ్.

*పువ్వాడ ధీరేంద్రకుమార్*

*భువనేశ్వర్*

భువనచంద్ర గారి గురించిన వ్యాసంలో, వారు ఉదహరించిన సంఘటనల్లో వారి వ్యక్తిత్వం ప్రతిఫలించింది. మనిషి ఆలోచనలు ఎలా ప్రభావితమౌతాయో భువనచంద్ర గారి స్వీయ కథ ద్వారా మరో సారి తెలియ చేసారు. గుడ్ స్టోరీ. కీపప్ ది గుడ్ జాబ్.

*బండ్ల రజనీ కుమారి*

*గుంటూరు*

పరుచూరి హరిప్రియ గారు భలే పాటలు సెలెక్ట్ చేసుకుంటున్నారండీ. ఈ పాట చాలా సార్లు విన్నాను కానీ అందులో ఇంత మంచి సాహిత్యం ఉందని ఈ ఆర్టికల్ చదివే వరకూ గ్రహించలేకపోయాను. మంచి విశ్లేషణ అందించారు. మళ్ళీ నెలకోసం ఎదురుచూస్తుంటాం హరిప్రియ గారూ!.

*లావణ్య గోపరాజు*
*రాచెస్టర్,కెనడా*

అయ్యో..అయ్యో..అయ్యయ్యో..నవ్వుల రాజు చిట్టెన్ రాజు గారూ..అంత ప్రమాదం జరిగిందా? అంత బాధనీ నవ్వుల పువ్వులుగా అందించి మాకు పంచిన విధానం బావుంది. చదివినంత సేపూ కడుపుబ్బా నవ్వుకున్నాం. అంతా ముగిసాక మీ గురించి ఒక్కింత సానుభూతి కూడ చెందామనుకోండీ. వచ్చే నెలలో మళ్ళీ ఏ హ్యూమర్ బులెట్‌తో వస్తారో ఎదురు చూస్తాం.

*సమ్మెట లలిత*
*కువైట్*

ఈనెల అమెరికామెడీ అదిరిపోయింది. చిట్టెన్రాజు గారు చేతికి గాయమైన మాటేమో కానీ, మాకు మంచి కాలక్షేపమైంది.! సారీ..మీబాధని కూడా మాకు నవ్వు తెప్పించేందుకు మీరు కష్టపడిన విధానం బావుంది సర్. మీరు త్వరలో కోలుకోవాలని కోరుకుంటున్నాం.

*కోపల్లె ఉషా సుందర్*
*జెర్మనీ*

ఈ నెల కృష్ణ అక్కులు గారు వ్రాసిన 'మామంచి మాస్టారు' వెరైటీగా ఉంది. అంత కఠినంగా అనిపించిన ప్రొఫెసర్‌గారిలో కూడా మంచిని గ్రహించి, గౌరవించడం కృష్ణగారి మంచి మనసుని తెలియచేస్తుంది. మంచి వ్యాసం.

*కె.బి.గోపాలరావు*
*న్యూజిలాండ్*

It is an excellent and heart touching end of 'Venditera Venuka' . Sathibabu garu frankly revealed ambitions,struggles,frustrations and failures in film Industry. I appreciate Sri Kiranprabha garu for publishing a nostalgic novel. I am eagerly waiting to see New year get up of Koumudi.

***M.Janga Reddy***
***Hyderabad.***

Cinema News in koumudi are very interesting. It is an unexpected conclusion to Vendithera Venuka. I felt very much for Gagan Kumar. Though the story presented thirty years back atmosphere, I think all the characters and their ambitions are same even today.Your article Modati Cinema is the main example for it.
Sathibabu narrated the story in a subtle manner with heart touching incidents. May be some incidents happened in his real life.

***Amarnath***
***Chennai.***